నాణ్యమైన విద్య అందిస్తున్నాము

డీఈవో రవీందర్ రెడ్డి

నిర్మల్ అర్బన్, జూన్ 11 : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని డీఈవో రవీందర్‌రెడ్డి అన్నారు. మంళవారం జిల్లా కేంద్రంలోని డీఈవో కార్యాలయంలో మస్కాపూర్ ప్రభుత్వ పాఠశాల ప్రగతిని వివరించే కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అభివృద్ధిని సాధించాయని దీంతో ప్రైవేటు పాఠశాలల నుంచి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు తరలివస్తున్నారని అన్నారు. మస్కాపూర్ పాఠశాల విద్యార్థులు పదోతరగతి, ఎన్ఎంఎంఎస్‌లో మంచి ప్రతిభను కనబర్చి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచారని దీనికి కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో ఏసీఈ సిద్ధ పద్మ, ప్రదానోపాధ్యాయుడు నరేందర్‌రెడ్డి, వెంకట రమణరెడ్డి, ఉపాధ్యాయులు నరేందర్, శంకర్, కుర్ర శేఖర్, శ్రీనివాస్ ఉన్నారు.

నీటి సమస్యను తీర్చిన ఎమ్మెల్యే

బోర్‌వెల్ వద్ద గ్రామస్తులు

దస్తురాబాద్, జూన్ 11 : మండలంలోని పెర్కపల్లె గ్రామంలో గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ పోచమ్మ ఆలయం వద్ద బోర్ వేసి ఆ గ్రామంలోని నీటి సమస్యను తీర్చారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బోర్‌వెల్ వేపిస్తానాని మాట ఇచ్చిన నేపథ్యంలో బోర్‌వెల్ వేసి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం

ఖానాపూర్, జూన్ 11 : ప్రజా సమస్యల పరిష్కారానికి కౌన్సిలర్లు, మున్సిపల్ వార్డుల ప్రత్యేక అధికారులు కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం కోరారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్, 12 వార్డుల ప్రత్యేక అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు డ్రైనేజీల పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని తెలిపారు. కౌన్సిలర్లు నిత్యం వార్డుల్లో అందుబాటులో ఉండాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్, కౌన్సిలర్లు విజయలక్ష్మి, నాయిని స్రవంతి, పరిమిలత, అఫ్రినబేగం, కిశోర్‌నాయక్, ఖలీల్, తొంటి శ్రీనివాస్, ఫౌజియా బేగం, కో ఆప్షన్ మెంబర్ కిశోర్‌నాయక్, కమిషనర్ మనోహర్, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలో 'బడిబాట' గ్రామసభ

మాట్లాడుతున్న ఎంపీడీవో మోహన్ రెడ్డి

తాంసి, జూన్ 11 : మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామసభ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టారు. మంగళవారం గ్రామసభ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్లు పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. బడిబాటలో భాగంగా గ్రామసభ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి శ్రీకాంత్, పాఠశాల ఉపాధ్యాయులు జక్కుల శ్రీనివాస్, ఉమా మహేశ్వర్, సతీష్, అనిల్, సంతోష్ పాల్గొన్నారు.

ఎంపీని కలిసిన నాయకులు

ఎంపీ అసదుద్దీన్ ఒవైసీని సన్మానిస్తున్న పట్టణ అధ్యక్షుడు, నాయకులు

ఎదులాపురం, జూన్ 11: ఇటీవల హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఎంఐఎం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ గెలిపొందారు. ఈమేరకు మంగళవారం హైదరాబాద్‌లోని కార్యాలయంలో ఆదిలాబాద్ పట్టణ అధ్యక్షుడు నజీర్ అహ్మద్, సభ్యులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

మరమ్మతులు ప్రారంభం

ఎదులాపురం, జూన్ 11 : ఆదిలాబాద్ పట్టణంలోని తాంసీ బస్‌స్టాండ్ వద్ద గల రైల్వే గేటు మరమ్మతు పనులను మంగళవారం నుంచి ప్రారంభించారు. మూడు రోజుల పాటు అత్యవసర పనులు చేపడుతున్న నేపథ్యంలో ఆ మార్గం గుండ రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. రైల్వే అధికారులు పనులు తీరును పర్యవేక్షించారు. నాందేడ్ ఎస్ఎస్‌సీ నరేశ్ పనులను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. ఈ మేరకు నాందేడ్ ఎస్ఎస్‌ఈ సురేశ్ మాట్లాడుతూ ఈనెల 10వతేదీ నుంచి 13వ తేదీ వరకు ట్రాక్ మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి మూడేళ్ళకు ఒకసారి మరమ్మతులు జరుగుతాయని వివరించారు. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేసి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూస్తామని పేర్కొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసా, జూన్, 11 : పట్టణంలోని వివేకానంద ఆవాసంలో ఆవాస విద్యార్థులకు మంగళవారం ఎమ్మెల్యే రామారావు పటేల్ నోటు పుస్తకాలను అందజేశారు. ముథోల్ మండల కేంద్రానికి చెందిన మురళిధర్, మంజు ఏకైక పుత్రిక బ్రితి పుట్టిన రోజు సందర్భంగా పాల్గొని పుస్తకాలను పంపిణీ చేశారు. ఈయన వెంట ఆవాస నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఇచ్చోడ, జూన్ 11 : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, బడీడు పిల్లలు చేర్పించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని జామిడి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని చోట్ల విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు రాల్యీలు తీశారు. బడీడు పిల్లలు బడిలోనే ఉండాలనే నినాదంతో అవగాహన కల్పించారు. ప్రైవేటు పాఠశాలలో రూ.వేలు ఫీజు చెల్లించి, ఆర్థికంగా నష్టపోకుండా ఉచితంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పుస్తకాలు, నోట్ బుక్స్ అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ అందిస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ప్రైవేట్ దవాఖానలు నిబంధనలు పాటించాలి

ఎదులాపురం, జూన్11: ప్రైవేటు దవాఖానాలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సాధన అన్నారు. ఆసుపత్రుల తనిఖీలలో భాగంగానే మంగళవారం పట్టణంలోని మూడు ప్రైవేటు దవాఖానాల్లో తనిఖీలు చేపట్టారు. రికార్డు, నిర్వాహణకు సంబంధించిన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ జిల్లాలో రిజిస్టర్‌కానీ ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తనిఖీ బృందం సభ్యులు ఐడీఎస్పీ పీవో డాక్టర్ అశోక్, మాస్ మీడియా అధికారి వెంకట్ రెడ్డి, సిబ్బంది రాంప్రసాద్ పాల్గొన్నారు.

ప్రైవేట్ దవాఖానను తనిఖీ చేసి సూచనలు చేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సాధన

జిల్లాలో 1.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు

నిర్మల్ అర్బన్, జూన్ 11 : నిర్మల్ జిల్లాలో 1.4 మిల్లీ మీటర్ల సగటు వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. జిల్లాలో అత్యధికంగా 16.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కుబీర్‌లో 1.8 , బాసర 4, లోకేశ్వరం 0.8, నిర్మల్ రూరల్ 3.4, సోన్ 16.2 , లక్ష్మణ చాంద 0.2 నమోదైంది.

జేఈఈలో ప్రతిభ

తేజవత్ సిద్ధూ

దస్తురాబాద్, జూన్11 : మండలంలోని ఎర్రగుంట గ్రామానికి చెందిన గిరిజన విద్యార్థి తేజవత్ సిద్ధూ జేఈఈ అడ్వాన్స్ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబర్చి మంచి ర్యాంక్‌ను సాధిం చాడు.గ్రామానికి చెందిన తేజవత్ రవీం దర్-సేవంత కుమారుడు సిద్ధూ ఇటీవలె విడుదలైన పరీక్ష ఫలితాల్లో ఎస్‌టీ కేటాగిరీ లో 250 ర్యాంక్‌ను సాధించాడు. దీంతో సిద్ధూను గ్రామస్తులు అభినందించారు.

ఇచ్చోడలో..

ఇచ్చోడ, జూన్ 11 : మండలకేంద్రంలోని తెలంగాణ గిరిజన గురుకుల జూనియర్ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు జేఈఈలో ప్రతిభ కనబర్చారు. పవార్ చంటి ఆల్ ఇండియా 422 ర్యాంక్, సర్ల సాయికృష్ణ ఆల్ ఇండియా 742 ర్యాంక్ సాధించారు. వారితో పాటు ధారావత్ అర్జున్ 78 పర్యంటైల్ సాధించి ఎన్ఐటీలో అవకాశం పొందారు. ముగ్గురు విద్యార్థులను ఆదిలాబాద్‌లోని స్టార్-50 కోచింగ్ సెంటర్‌లో కోచింగ్ ఇప్పించారు. విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ ఎ రాజేంద్రప్రసాద్, సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ఎక్సైజ్ సీఐకి వినతి

భైంసా, జూన్, 11 : పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో తానూర్ మండలం బెల్‌తరోడా గ్రామానికి చెందిన పలువురు యువత మంగళవారం ఎక్సైజ్ సీఐ నజీర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెల్లకల్లులో తదితర మందులు కలిపి చెట్ల కల్లుగా అమ్ముతున్నారని వారు పేర్కొన్నారు. దీంతో యువత అనారోగ్యపాలవుతున్నారన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో గ్రామస్తులు ఉన్నారు.

హనుమాన్ దీక్ష కన్వీనర్‌గా దత్తు

భైంసా, జూన్, 11 : జిల్లా హనుమాన్ దీక్ష పీఠంలో జిల్లా కన్వీనర్‌గా తూమోల్ల దత్తును విజయవాడ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ దుర్గా ప్రసాద్ స్వామిజీ నియమించారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను పూలమాల శాలువాతో సత్కరించారు. సత్కరించిన వారిలో విట్టల్, స్వామి, నరేష్, బాలాజీ తదితరులు ఉన్నారు.

విజయవంతం చేద్దాం

ముథోల్, జూన్, 11: జాతీయ నులిపురుగు దినోత్సవంను విజయవంతం చేద్దామని బాసర మెడికల్ ఆఫీసర్ డా. ఆకాష్ అన్నారు. మండల కేంద్రమైన ముథోల్‌లోని ఐసీడీఎస్ కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. 1-2 సంవత్సరంలోపు ఉండే పిల్లలకు 3-19 సంవత్సరంలోపు ఉండే పిల్లలకు అందజేసే మాత్రల వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో శ్రీమతి, హెల్త్ సూపర్‌వైజర్ దత్తురాం, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

దస్తురాబాద్, జూన్ 11 : అమ్మ ఆదర్శ పాఠశాలలో చేస్తున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో రమేశ్ అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపడుతున్న పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

పదోన్నతులను, పారదర్శకంగా చేపట్టాలి

డీఈవోకు వినతి పత్రం అందిస్తున్న ఉపాధ్యాయ సంఘం నేతలు

నిర్మల్ అర్బన్, జూన్ 11 : రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు భూమన్న యాదవ్ అన్నారు. మంగళవారం డీఈవో కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఉపాధ్యాయుల పదోన్నతులు సక్రమంగా జరిగే వరకు ఎస్టీయూ ఉపాధ్యాయుల పక్షాన నిలబడుతుందన్నారు. ప్రభుత్వం 727 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం జారీ చేసిన 10వేల పీఎస్‌హెచ్‌ఎం నియామకాలను చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి లక్ష్మణ్, శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రావు, నాగభూషణ్ ఉన్నారు.

బీర్సాముండా ఆశయ సాధనకు పాటుపడాలి

ఎదులాపురం, జూన్ 11 : ఆదివాసీ పోరాట యోధుడు బీర్సా ముండా ఆశయ సాధనకు పాటుపడాలని హీరా సుక్కా జాగృతి ప్రధాన్ సమితి జిల్లా అధ్యక్షుడు సిడాం రాంకిషన్ పిలుపునిచ్చారు. బీర్సా ముండా 124వ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో బీర్సాముండా విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెస్రం కృష్ణ, గేడం మాదవ్, డొంగ్రె మహేష్, గేడం సంభజి, కుడ్మెత ప్రకాష్, దుర్వదీప్, గెడం జానార్ధన్‌లు ఉన్నారు.

నివాళులర్పిస్తున్న నాయకులు

మండల అభివృద్ధికి కృషి చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

ఎదులాపురం, జూన్ 11 : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ మండల అభివృద్ధికి కృషి చేయాని ఆదిలాబాద్ రూరల్ మండల ఎంపీపీ గండ్రత్ రమేశ్ అన్నారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలోని ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. సభ్యులు స్థానికంగా నెలకొన్న సమస్యలను సమావేశం దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. భీంసరీ గ్రామంలో ఇటీవల ఎన్ఆర్ఈజీఎస్ కింద నిర్మించిన రోడ్లు, డ్రైనేజ్ పనుల్లో నాణ్యత లోపించిందని ఎంపీటీసీ బిక్కి గంగాధర్ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. పంచాయితీరాజ్ జేఈ సలాపుద్దీన్‌ను ఈ విషయమై ప్రశ్నించగా సీసీ రోడ్లపై మరొక లేయర్ వేయిస్తామని ఆయన సమాధానమిచ్చారు. ఈ సమావేశంలో ఎంపీడీ నగేశ్వర్ రెడ్డి, ఎంపీవో , డిప్యూటీ తహసీల్దార్, వైద్యాధికారులు, ఏఈ, ఆర్ డబ్ల్యు, అధికారులు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

'మిషన్ భగీరథ'పై ఇంటింటా సర్వే

ఇంద్రవెల్లి, జూన్ 11 : మండలంలోని మంగళవారం ఇంద్రవెల్లి గ్రామపంచాయతీ ఈవో సంజీవరావ్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి మిషన్ భగీరథ పథకం నీళ్లు వస్తున్నాయా లేదా అనేది సర్వేలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి సర్వేలు చేసి సమయానికి నీళ్లు వస్తున్నాయా లేదా అనేది ప్రజలను అడిగి తెలుసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది శంకర్‌లాల, నారాయణ, ఇద్రిష్, తదితరులు పాల్గొన్నారు.

బోథ్‌లో..

బోథ్, జూన్ 11 : మండలంలోని 33 గ్రామపంచాయతీల పరిధిలో మిషన్ భగీరథ పథకంపై ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నారు. 65 మంది సర్వే బృందాలుగా విడిపోయి ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేపడుతున్నారు. మంగళవారం అజ్జర్-వజ్జర్ పరిధిలోని మధుగూడ, కేశవ్‌గూడ, జైతుగూడ, నాగుగూడ, లెండిగూడ గ్రామాల్లో చేపట్టిన సర్వేను ఎంపీడీవో రమేశ్ పరిశీలించారు. మిగతా గ్రామా ల్లో ఎంపీవో మహేందర్ రెడ్డి, ఏపీవో జగ్దేరావ్ తదితరులు సర్వేను పరిశీలించారు.

ఇంద్రవెల్లి : ఇంటింటా సర్వేలు నిర్వహిస్తున్న అధికారులు

భైంసాటౌన్, జూన్, 11: మండలంలోని వానల్‌పాడ్ గ్రామంలో మంగళవారం మిషన్ భగీరథ అధికారులు ఇంటింటికి వెళ్లి మిషన్ భగీరథ నల్లా కనెక్షన్‌ల సర్వే నిర్వహించారు. ఎన్నిరోజులకు ఒకసారి నీళ్లు వస్తున్నాయో వినియోగదారులను అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు యజమాని ఆధార్, ఫోన్ నెంబరు, ఇంటి ఫోటో, నల్లా సంపు ఫోటోను యాప్‌లో డౌన్‌లోడ్ చేశారు. మిషన్ భగీరథ డీఈ సత్యనారాయణ, ఏఈ అరుణ్ కుమార్, సందీప్, కార్యదర్శి గాయత్రి పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

ఉట్నూర్, జూన్ 11 : జిల్లాలోని ప్రభుత్వ గిరిజన పారిశ్రామిక శిక్షణ సంస్థ(ఈటీఈ)ఉట్నూర్ నందు ఆగస్టు 2024 విద్య సంవత్సరం ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కే.రమేశ్‌బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. https://iti.telangana gov.on యందు ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 14వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అర్హత 10,8వ తరగతుల్లో ఉత్తీర్ణులై ఉండాలని వయస్సు 01/08/2024నాటికి 14సంవత్సరాలు నిండి ఉండాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

భీంపూర్, జూన్11: గర్భిణులు తప్పనిసరిగా ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ పౌష్టికాహారం తీసుకోవాలని భీంపూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి నిఖిల్‌రాజ్ అన్నారు. మంగళవారం పీహెచ్‌సీలో కరంజి(టి) వెల్‌నెస్ సెంటర్ పరిధి గర్భిణులకు పరీక్షలు నిర్వహించారు. తరువాత అవగాహన కల్పించారు. పీహెచ్‌సీలోనే సురక్షిత ప్రసవాలు నిర్వహిస్తామని, ప్రైవేటు దవాఖానకు వెళ్లవద్దని సూచించారు. వైద్య పరీక్షలలో హెచ్‌ఈవో లింగంపల్లి జ్ఞానేశ్వర్, సూపర్‌వైజర్ గంగాధర్, సిబ్బంది ప్రియాంక, సంధ్యారాణి, సాహితి , మాయావతి తదితరులున్నారు.

మెరుగైన వైద్య పరీక్షలు

నార్నూర్, జూన్ 11 : గర్భిణీలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని వైద్యాధికారి రాంబాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. నార్నూర్ ఉప కేంద్రం పరిధిలోని 45మంది గర్భిణీలకు వైద్య పరీక్షలు చేశారు. రక్తహీనత నివారణకు ఐరన్ మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఇక్కడ వైద్య సిబ్బంది లక్ష్మి, నాందేవ్, సుశీల, చరణ్‌దాశ్, సత్యవ్వ, జంగుబాయి, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

చిన్న కుటుంబమే మేలు

భీంపూర్, జూన్11 : చిన్న కుటుంబమే మేలని భీంపూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి నిఖిల్‌రాజ్ అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మంగళవారం గిరిగాం, అర్లి(టి), కరంజి, భీంపూర్, అందర్‌బంద్ గ్రామాల్లో అవగాహన కల్పించారు. కుటుంబ నియంత్రణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది గోదావరి, నఫీజా, సుజాత, జనాబాయి , విజయలక్ష్మి , ఆశ కార్యకర్తలు ఉన్నారు.

నేడు బడిబాట

తాంసి, జూన్ 11 : మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే బడిబాట కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొంటారని బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ కన్వీనర్ కృష్ణ రత్న ప్రకాష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం ఉదయం 10 గంటలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగే బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సకాలంఓల హాజరై వియవంతం చేయాలని కోరారు.

ఘనంగా బోనాల పండుగ

ఇచ్చోడ(సిరికొండ), జూన్ 11 : సిరికొండ మండలకేంద్రంలో మున్నురుకాపు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. గ్రామదేవతలకు మేకలు బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. వర్షాలు సకాలంలో కురిసి పంటలు పండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో మున్నురుకాపు సంఘం నాయకులు బొడ్డు దత్తు, సాయిని స్వామి, నర్సయ్య, బొడ్డు రవి, సాయి, రాజేష్, మహిళలు పాల్గొన్నారు.

వర్షాలు కురువాలని పూజలు

బోథ్, జూన్ 11 : మండలంలోని సోనాలలో మంగళవారం వీడీసీ ఆధ్వర్యంలో వర్షాలు సకాలంలో కురవాలని మైసమ్మగుట్టపైన గల భీమన్న దేవునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుల శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

28న చలో హైదరాబాద్

నార్నూర్, జూన్ 11 : ఈ నెల 28వ తేదీన హైదరాబాద్‌లో ఆదివాసీ గిరిజన విద్యార్థి సంఘం(జేఏసీ)మరియు నిరుద్యోగ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే మహా ధర్నను విజయవంతం చేయాలని ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పెందోర్ దాదిరావు మంగళవారం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఆయా సంఘాలు పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇక్కడ మడావి హన్మంత్‌రావు, కనక హన్మంత్ రావు, శేకు, మధు తదితరులున్నారు.

చిహ్నంలో మార్పులు చేయాలని వినతి

బోథ్, జూన్ 11 : రాష్ట్ర ప్రభుత్వం తయారు చేస్తున్న ప్రభుత్వం నూతన చిహ్నంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్‌ను ఈ చిహ్నంలో ఉంచాలని ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ వెంకటేష్ అన్నారు. మంగళవారం తహసీల్దార్ సుభాష్ చందర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల నాయకులు రమేశ్, గణేష్, పాలేపు గంగయ్య, పోనకంటి జైపాల్, శివ, అఖిల్, విజయ్, వాఘ్మరే అశోక్ పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్

శివాలయం ఘాట్ వద్ద స్వచ్ఛభారత్ నిర్వహించిన భక్తులు

బాసర, జూన్ 11 : బాసర గోదావరి నది ఒడ్డున ఉన్న శివాలయం మొదటి ఘాట్ వద్ద మంగళవారం నాందెడ్ జిల్లా దెగుళూరుకు చెందిన భక్తులు స్వచ్ఛంధంగా స్వచ్ఛభారత్ నిర్వహించారు. శివాలయం ఘాట్ వద్ద ఉన్న అన్ని మెట్లను శుభ్రం చేసి , చెత్త చెదారము తీసి వేశారు.

గ్రామాల్లో రాళ్ల వర్షం

సోన్, జూన్ 11: నిర్మల్ మండలంలోని లంగ్డాపూర్, వెంగ్వాపేట్ గ్రామాల్లో మంగళవారం సాయంత్రం రాళ్ల వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండవేడిమి ఉక్కపోతతో ప్రజలు ఇబ్బంది పడగా ఒక్కసారిగా వాతావరణం చల్లబడటంతో రాళ్లతో కూడిన వర్షం కురిసింది.

అమ్మవారిని దర్శించుకున్న మాధవానంద స్వామి

బాసర, జూన్ 11 : బాసర సరస్వతీ అమ్మవారిని మంగళవారం మదనానం పీఠాధిపతి మాధవానంద సరస్వతీ స్వామి వారు శిష్యబృంధంతో దర్శించుకున్నారు. అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతించారు. అనంతరం అమ్మవారికి స్వయంగా ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు

అమ్మవారి హుండీ లెక్కింపు

బాసర, జూన్ 11 : బాసర సరస్వతీ అమ్మవారికి భక్తులు సమర్పించిన హుండీ కానుకలను మంగళవారం లెక్కించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. 77 రోజుల పాటు భక్తులు సమర్పించిన కానుకలు కింది విధంగా సమకూరినట్లు తెలిపారు. నగదు రూ. కోటి 8లక్షల 25వేల, 828, మిశ్రమ బంగారం 120గ్రాములు, మిశ్రమవెండి రూ. 7కిలోల 250గ్రాములు, విదేశీ కరెన్సీ 56నోట్లు సమకూరినట్లు తెలిపారు. ఈ లెక్కింపులో ఆలయ ధర్మకర్త శరత్‌పాఠక్, సిబ్బంది, పాల్గొన్నారు.